వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# పోలీసుల అదుపులో వర్రా

- అర్ధరాత్రి మహబూబ్‌నగర్ నుంచి కడపకు తరలింపు
- కడప పోలీసు శిక్షణా కేంద్రంలో సుధీర్ఘంగా విచారణ
- అనంతరం అన్నమయ్య జిల్లాకు తరలింపు

కడప క్రైం, నవంబరు 9, ప్రభాతవార్త:
సామాజిక మాధ్యమం వేదికగా అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కన్వీనర్ వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత రాత్రి రాబడిన సమాచారం మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో వర్రాను అదుపులోకి తీసుకొని ప్రత్యేక బందోబస్తు మధ్య కడపకు తరలించారు. కడప జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆద్వర్యంలో 2 బృందాలు పోలీసులు జల్లెడ పట్టి రవీంద్రారెడ్డిని అరెస్టు చేశారు. మహబూబ్‌నగర్ నుంచి నేరుగా కడపకు తరలించి నగర శివార్లలోని పోలీసు శిక్షణ కేంద్రంలో శనివారం సుధీర్ఘంగా విచారించారు. అక్కడి నుంచి అన్నమయ్య జిల్లాకు తరలించినట్లు తెలుస్తోంది. తీగ లాగితే డొంక కదిలినట్లు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వర్రా రవీంద్రారెడ్డి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, హోంమంత్రి అనితలపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారు. అప్పట్లో ఇతనిపై కేసు నమోదైంది. అజ్ఞాతంలో ఉన్న రవీంద్రారెడ్డిని గత 3 రోజుల క్రితం తాలూకా పోలీసులు అప్పటి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో అదుపవులోకి తీసఉకొని 41 నోటీసుతో వదిలేశారు. ఈ వ్యవహారంలో ఎస్పీపై బదిలీ వేటు పడింది. చిన్నచౌకు సీఐ తేజోమూర్తి సస్పెండ్‌కు గురయ్యారు. ఇన్‌ఛార్జి ఎస్పీగా విద్యాసాగర్‌నాయుడు బాధ్యతలు తీసుకున్న తరువాత ప్రత్యేక టీంలు ఏర్పాటు 24 గంటల్లోనే రవీంద్రారెడ్డిని అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఉంది, ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు మహిళలు తదితర వారిపై రవీంద్రారెడ్డి అనుచిత పోస్టులు పెట్టారని సుధీర్ఘంగా విచారించి అతని స్టేట్‌మెంట్‌ను నమోదు చేసినట్లు సమాచారం. అనంతరం అన్నమయ్య జిల్లా కేంద్రంలో ఎస్పీ విధులు నిర్వహిస్తుండడంతో శనివారం సాయంత్రం బందోబస్తు మధ్య అన్నమయ్య జిల్లాకు తరలించినట్లు సమాచారం. త్వరలో రవీంద్రారెడ్డిని మీడియా ముందు అన్ని సాక్షాదారాలతో హాజరు పరిచే అవకాశం కనిపిస్తోంది.

# ఆధార్ అప్‌డేట్ పేరుతో మహిళను మోసగించిన కేటుగాళ్లు

## బంగారుసరుడు దోచుకెళ్లిన వైనం

# రూరల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌గా ముక్కా రూపానందరెడ్డి



ఓబులవారిపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు తెలుస్తోంది. ఆయన కష్టానికి ఫలితంగా రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు ఆయనకు రూరల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు ఎంతో శుభ పరిణామమని ఈ పదవికి సహకరించిన పవన్ కల్యాణ్‌కు రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నామన్నారు. పలువురు కూటమి నాయకులు కుటుంబ సభ్యులు ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ మాకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చిందని పవన్‌కల్యాణ్‌కు, లోకేష్‌బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# మదనపల్లెలో ఏసిబి పోలీసులు దాడులు కలకలం



## సిఐడి, ఏసిబి తనిఖీలతో అధికారుల్లో అలజడి సబ్‌కలెక్టరేట్ ఫైల్స్ దహనంపై ముమ్మర దర్యాప్తు

సబ్‌కలెక్టరేట్‌లో నాలుగు నెలల క్రితం జరిగిన దస్త్రాల దహనం కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ అగ్ని ఘటనకు సంబంధించి అప్పట్లో స్వయనా రాష్ట్ర డిజిపి తిరుమల ద్వారక, సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నర్, రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియాలు సబ్‌కలెక్టరేట్‌కు విచ్చేసి కేసు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. అప్పట్లో అగ్ని ప్రమాదానికి సంబంధించి 15రోజులు పాటు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి కీలకమైన వ్యక్తిగా పేర్కొన్న పూర్వపు ఆర్డీఓలు ఎంఎస్.మురళి, హరిప్రసాద్‌లు సీనియర్ అసిస్టెంట్ గౌతంలను అదుపులోకి తీసుకొని ముమ్మరంగా విచారణచేపట్టారు. వీరితో పాటు అగ్ని ఘటనలో ఆరోపణలు ఎదుర్కొన్న వైకాపా నాయకులు ఇళ్ళల్లో కూడా సోదాలు నిర్వహించి కీలకమైన డాక్యుమెంట్లును స్వాధీనం చేసుకోవడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ వైస్ ... మాధవరెడ్డి, బాబ్‌జాన్‌ల ఇళ్ళల్లో సోదాలు చేసి డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొన్నట్లు అప్పట్లో సిఐడి అధికారులు వెల్లడించారు. వీరిలో కొందరిపై కేసులు నమోదు చేయడం కూడా జరిగింది. మళ్ళీ నాలుగు రోజుల క్రితం సిఐడి అధికారులు మదనపల్లెకు విచ్చేసి తహశీల్దార్ కార్యాలయం, సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. అగ్ని ఘటన జరగిన ప్రమాదానికి సంబంధించి అప్పట్లో రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియాకు ఫిర్యాదులు చేసిన అర్జీదారుల దరఖాస్తులు, ప్రస్తుతం సబ్‌రిజిస్టర్, తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న దస్త్రాలపై విచారణ చేశారు. 22-ఎ,డీకేటి భూములకు సంబంధించి సబ్‌రిష్టర్ కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించారు. మళ్ళీ ఉన్నపలంగా శనివారం ఏసిబి అదికారులు మదనపల్లెలో పూర్వపు ఆర్డీఓ ఎంఎస్ మురళి బంధువుల ఇండ్లు, పొన్నూటిపాలెం విఆర్ఓ రెడ్డిశేఖర్ ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు. ఉదయం నుంచి మద్యాహ్నం వరకు వారి ఇళ్ళల్లో ఉన్న రికార్డులను పరిశీలించి గోప్యంగా వివరాలను సేకరించారు. ఈ విషయంపై ఏసిబి అధికారులను విలేకర్లు విచారించగా సోదాల విషయంపై తిరుపతిలో ఉన్నతాధికారులు వెల్లడిస్తారన్నారు. ఏది ఏమైనా మదనపల్లెలో సిఐడి, ఏసిబి అధికారుల దాడులతో అధికారుల్లో అలజడి నెలకొంది. సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాద కేసు ఎప్పటికి ముగుస్తుందో కాని ఇటు అధికారులు, అటు వైకాపా నాయకుల్లో ఆందోళన నెలకొంటోంది. ప్రభుత్వం సబ్‌కలెక్టరేట్ దస్త్రాల దహనం కేసును వేగవంతం చేసి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు సిఐడి, ఏసిబి అధికారులను రంగంలోకి దింపింది.

# రౌడీల్లా వ్యవహరిస్తున్న పోలీసులు

- అక్రమ అరెస్టులకు వైఎస్ఆర్‌సీపీ క్యాడర్ బెదరదు
- న్యాయస్థానాల ద్వారా అన్యాయాన్ని ఎదుర్కొంటాం
- వర్రా రవీంద్రారెడ్డి ఆచూకి పోలీసులు తెలపాలి
- బీటెక్ రవి.. నిజాలు తెలుసుకుని మాట్లాడు
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



పులివెందుల, నవంబరు 9, ప్రభాతవార్త : రాష్ట్రంలో పోలీసులు రౌడీల్లా వ్యవహరిస్తూ ఉన్నారని, చట్ట ప్రకారం నడుచుకోవాల్సిన పోలీసు వ్యవస్థ కూటమి ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ రౌడీల్లాగా అర్ధరాత్రులు వైకాపా నాయకులు, కార్యకర్తలను వెతుక్కుంటూ ఇళ్ల వద్దకు వెళ్లి లాఠీలతో తలుపులు కొట్టి భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం పులివెందులలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తప్పు చేసి ఉంటే చట్టప్రకారం అరెస్టు చేయాలని అన్నారు. వర్రా రవీంద్రారెడ్డిని అరెస్టు చేసినట్లు పచ్చ మీడియాలోనే రావడం జరిగిందని, ఇంతవరకు అధికారికంగా చూపించకుండా పోలీసుల అదుపులో పెట్టుకుని థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలు చేయడం సరైంది కాదని, వెంటనే పోలీసులు రవీంద్రారెడ్డి ఆచూకి తెలపాలని డిమాండ్ చేశారు. పోలీసులు చట్టప్రకారం వ్యవహరించడం లేదన్నారు. ఇప్పటికైనా అతని అరెస్టును చూపించి కోర్టుకు హాజరు పరచాలని, లేకపోతే విచారించి సమాచారం తీసుకుని పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే శుక్రవారం రాత్రి వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల డోర్లపై లాఠీలతో కొట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నుతోందన్నారు. ప్రభుత్వం చేసే ఈ కుట్రలో పోలీసులు బలి కావద్దని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో వందల అరెస్టు చేసి ఒక అలజడి సృష్టించే అవకాశం ఉందని, కావున వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, చట్ట వ్యతిరేకంగా పోలీసులు ఏమైనా చేస్తే న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. వర్రా రవీంద్రారెడ్డి అరెస్టుకు సంబంధించి పులివెందుల తెదేపా నాయకుడు మారెడ్డి రవీంద్రనాథరెడ్డి మాట్లాడడం చూస్తోంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. వాస్తవాలు తెలుసుకుని ఆయన మాట్లాడితే బాగుంటుందన్నారు. గోవాలోనో ఎక్కడో ఉంటే అక్కడినుండే ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. ఇక్కడ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదన్నారు. ప్రభుత్వం ద్వారా ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా సహించమని ఆయన తెలిపారు. కార్యకర్తలకు న్యాయం జరిగేంత వరకు వైఎస్ఆర్‌సీపీ అండగా ఉండి పోరాడుతుందని క్యాడర్‌కు భరోసా ఇచ్చారు.

# తగ్గిన టమోటా

# ఆందోళనలో రైతులు

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :
టమోటా ధరలు గత నాలుగు రోజులుగా తగ్గుముఖం పట్టాయి. దీంతో టమోటా రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్ళు ధరలు ఉండి ఉన్నఫలంగా టమోటాకు ధరలు తగ్గడం వల్ల రైతులు నష్టాలు చవిచూస్తున్నారు. శనివారం మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో పదికేజీల టమోటా బాక్స్ రెండవ రకం రూ.100నుంచి 150ల వరకు ధరలు పలికాయి. సగటున కిలో టమోటా రూ.10లు పలికింది. లక్షలాది రుపాయలు ఖర్చు చేసి సాగుచేసిన టమోటాకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. బయటప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో టమోటాను రైతులు జీవనాధార పంటగా ఏడాది పొడవునా సాగు చేస్తారు. రాష్ట్రంలోనే టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు పేరుపొందింది. ప్రభుత్వం టమోటాకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# ఓటమిని పట్టించుకోని కూటమి




- నాయకుల మద్య కుమ్మలాటలు - దక్కని పదవులు
- అన్నీ పాయో - అనాధగా మిగిలిపాయో
- ఇది రాజంపేట నియోజకవర్గ దుస్థితి



రాజంపేట,నవంబర్ 09,ప్రభాత వార్త :
నాయకుల మధ్య విభేదాలు, కులాల కుమ్ములాటలు, ముఠా తత్వం, టిక్కెట్ కేటాయింపులో తెలుగు దేశం పార్టీలో చీలికలకు దారి తీసింది. కూటమి అధినేతలు నేతలను హెచ్చరించినా ఖాతరు చేయలేదు. ఎవ్వరికి వారే యమునా తీనే అన్న చందంగా పార్టీ మూడు ముక్కలుగా చీలి పోయింది. చీలిక వర్గంలో ఒక వర్గం ఇతర పార్టీలతో కలసి లోలోపల పని చేసింది. వర్గాలు చీలిపోవడంతో ఓటర్ల నిర్ణయాల పై ప్రభావం చూపింది వేరే పార్టీకి లాబం చేకూరింది. కలసి కట్టుగా పని చేసింటే సునాయాసంగా గెలిచే సీటును చేజేతులారా పోగోట్టుకొని ఓటమిని చవి చూశారు. విజయం సాధించాల్సిన సీటు ఓటవమి పాలవడంతో అధినేతలు కూటమి అధినేతలు కన్నెర్ర చేశారు. రాజంపేట అంటేనే కూటమి ముఖ్యమంత్రి ఎగిసి పడే పరిస్థితి. ఇప్పటికీ నియోజకవర్గంలో పార్టీ ఇన్‌చార్జిని ప్రకటించలేదు. నిన్న ప్రకటించిన రెండో నామినేటెడ్ పదవుల పంపకంలో కూడా కూటమి ప్రభుత్వం రాజంపేట నియోజకవర్గానికి మొండి చెయ్యి చూపింది. ఈ వైనం పై వార్తా ప్రత్యేక కథనం బ్రిటీష్ కాలం నుంచి రాజంపేటకు ఒక ప్రత్యేక స్థానం ఎర్పరచుకుంది. 1912లో సబ్ కలెక్టర్ కార్యాలయంగా ఏర్పడింది. 1952లో శాసనసభగా, 1957లో లోక్ సభ గా ఏర్పడింది. అప్పుడే 6నియోజక వర్గాలను కలపుకొని పార్లమెంట్ గా ఆవిర్భవించింది. 1962లో జిల్లాలోని ఏకైక ఎస్సీ నియోజకవర్గంగా రైల్వే కోడూరు ఏర్పాటైంది. దీంతో అటు చిత్తూరు, ఇటు కడప జిల్లాలు కలుపుకొని రాజంపేట పార్లమెంట్ గా ఏర్పడింది. ఈ నియోజకవర్గంలో నాటి నుంచి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతగా మిగిలిపోయింది. అభివృద్ధికి ఆమడ దూరంగా ఉంటూ కొనసాగుతూ వచ్చింది. పార్లమెంట్ పరిధిలోని రైల్వే కోడూరు నియోజకవర్గంలో అత్యంత ఆదాయాన్నిచ్చే ప్రపంచ స్థాయిలో పేరొందిన ముగ్గురాయి ఘనుల సంస్థ 1971లో ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వానికి నాటి నుంచి నేటికీ ఏటా వందల, వేల కోట్ల ఆదాయాన్ని అందిస్తుంది. ఆ ఆదాయ వనరులు ఈ రెండు నియోజకవర్గాల అభివృద్ధికి నోచుకున్న పాపాన పోలేదు. 2022లో పార్లమెంటట్ స్థానాలకు జిల్లా నియోజకవర్గలు చేస్తామని ప్రగల్బాలు పలికిన వైసిపి ప్రభుత్వం రాజంపేట ను కాదని రాయచోటిని జిల్లా కేంద్రంగా చేసింది. మెడికల్ కాళాశాలను కూడా మదనపల్లెకు తరలించుకుపోయింది. ఉన్న ఒకే వక జల వనరు అన్నమయ్య డ్యాం తెగిపోతే పట్టించుకోకుండా గాలికొదిలేసింది. అప్పటి ప్రభుత్వ హామీలు, నార్మిణానికి నోచుకోకుండా నీటి మూటలుగానే మిగిలి డ్యాములో కొట్టుకుపోయాయి. ఇప్పటి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో టిడిపి పార్టీ జనసేన పార్టీ అధినేతలు ఎన్నికల్లో బాగంగా రాజంపేట జిల్లా చేస్తాం, అన్నమయ్య డ్యాం నిర్మాణ పనులు చేపడతాం రాజంపేటను అన్ని విధాలుగా ఆధుకొని అభివృద్ధి వైపు నడిపిస్తామని ఉకదంపుడు ఉపన్యాసాలు ఊదరగొట్టారు. ఈ రాజంపేట శాసన సభ, పార్లమెంట్ స్థానాలు కూటమి ప్రభుత్వం కోల్పోవడంతో కన్నెర్ర జేసి కూటమి అధినేతలు రాజంపేట అంటేనే అగ్గిమీద గుగ్గిళంలా రగిలిపోతున్నారు. కనీసం ఎటువంటి నిధులు రాజంపేట అభివృద్ధికి ప్రకటించలేదు. పార్టీ ఇన్‌చార్జి ఊసే లేదు. ఇక్కడ నాయకులు నిత్యం ఎదో ఒక కారణాలతో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ, విమర్శలు చేసుకుంటూ, అవసరమైతే గొడవలకు కూడా తెగబడి పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనే తీరును విడిపోవడం ఒక కారణం అని చెప్పవచ్చు. శనివారం కూటమి ప్రభుత్వం ప్రకటించిన రెండో జాబితా నామినేటెడ్ పదవుల్లో అన్నీ కోల్పోయి అనాధగా మిగిలిన ఈ నియోజకవర్గానికి ఒక చిన్న పదవి కూడా దక్కలేదు. దీంతో కూటమి కార్యకర్తల్లో నేతలపై విసుగు చెంది విమర్శలు చేస్తున్నారు. పక్కనే ఉన్న రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూటమి నాయకుల కలసి కట్టుగా ఉండి రెండు దశాబ్దాలుగా కోల్పోయిన పార్టీని గెలిపించుకొని అభివృద్ధి పథంలో పయనిస్తున్నారు ఈ నియోజకవర్గంలో సామాన్య యూత్ కార్యకర్తగా మొదలై నేడు రాష్ట్ర స్థాయి ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి చైర్మెన్‌గా కస్తూరి కోటేశ్వర రావు, పదవులు దక్కించుకున్నారు. టిడిపి ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డికి అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ చైర్మెన్‌గా జిల్లా పదవి దరి చేరింది. రాజంపేట నాయకులు ఇకనైనా విభేదాలను విడనాడి కలసి కట్టుగా పని చేసి అభివృద్ధికి బాటలు వేస్తారా..... లేదా విభేదాలకు ఆజ్యం పోసి అభివృద్ధికి ఆమడ దూరంగా ఉంచుతారా... అన్న సమయం ప్రజలు వేచి చూసే పరిస్థితి ఆసన్నమైంది.

# మురుగు పారుదలపై శ్రద్ధ ఏదీ...!

## చెత్తాచెదారంతో నిండి పొంగుతున్న కాలువలు

పీలేరు, నవంబరు 09 ప్రభాతవార్త:
నియోజకవర్గ కేంద్రం పీలేరు మేజరు పంచాయతీలో మురుగునీటి వ్యవస్థ పట్టి పీడిస్తుంది. ప్రధాన మార్గాలు , శివారు ప్రాంతాలు అనే తేడా లేకుండా మురుగుకాలువలు, ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురైయ్యాయి. వీటిపైన అక్రమ నిర్మాణాలు చేపట్టి ఉన్నారు. ఫలితంగా పారిశుద్ధ్యపనులు చేయడానికి కార్మికులు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ఎక్కడికక్కడ ప్రధాన మార్గాల్లో మురుగు కాలువల్లో చెత్తాచెదారం ఇరుక్కుపోయి, రోడ్లుపైన వ్యర్థనీరు ప్రవహిస్తున్న దశ్యాలు దర్శనమిస్తున్నాయి. స్పందించాల్సిన అధికారులు రోజు వారి కార్యక్రమాలలో బిజీగా గడుపుతున్నారు. పాదచారులు మురుగు నీటి సమస్యతో అవస్థలు పడుతున్నారు.

**- ఎక్కడెక్కడ అంటే ..!**

బెంగుళూరు- నాయుడుపేట , చెన్నై - హైదరాబాదు జాతీయరహదారులు పీలేరు మీదుగా వెళుతున్నాయి. ప్రధాన రహదారులు వెంట ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురికావడంతో కాలువలు పూడిపోయిన స్థితికి చేరుకున్నాయి. ఇక్కడ చెత్తా చెదారం ఇరుక్కుపోయి వ్యర్థనీరు రోడ్లుపై పారుతుంది. మదనపల్లె , చిత్తూరు, కడప, తిరుపతి మార్గాల్లో ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురై ఉన్నాయి.వీటితోపాటుకాలనీలుసైనిక్‌నగర్,రెడ్డిరెడ్డికాలనీ, యర్రంరెడ్డిగుట్ట, ఇందిరానగర్, రాజీవ నగర్, శ్రీనాధపురం కాలనీలు బండ్లవీది, బండ్లవంక, తదితర శివారు ప్రాంతాల్లో మురుగునీరు పారుదల లేక నిలువ చేరుతున్న దశ్యాలు దర్శనమిస్తుంటాయి. ఈప్రాంతాల్లో మురుగు వ్యవస్థ పారుదలకు అధికారులు, పాలకులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

**ఈఓ వివరణ:**

**ఆక్రమణలు తొలగింపు :**

పట్టణంలో సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు సమస్యలు ఉన్న ప్రాంతాల్లో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నాం. రహదారులు, వీధుల్లో ప్రజలకు అవగాహన కల్పించి కాలువల వెంట ఆక్రమణలను తొలగించే కార్యక్రమాలను చేపడుతున్నాం. ముగురు పారుదల సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం



# నేడు వియ్ కేర్ సంతాన సాఫల్య శిబిరం

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :పట్టణంలోని హోప్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ నందు వీయ్ కేర్ సంతాన సాఫల్య శిబిరం నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హాజరవుతారన్నారు. ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి సంతానం కాని దాంపత్యులు హాజరైన ఉచిత పరీక్షలు నిర్వహించుకోవాల్సిందిగా వారు కోరారు. వివరాలకు 7997227726 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఉదయం 10గంటల నుంచి మద్యాహ్నం 2గంటల వరకు కీర్తిశేష్యులు సయ్యద్ ముబారక్, రతన్ టాటావారి జ్ఞాపకార్ధంగా ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు మదనపల్లె వియ్‌కేర్ వారు తెలిపారు.

## శ్రీఅభయ లక్ష్మీ నరసింహస్వామికి విశేష పూజలు



మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త : పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొన్నారు. ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి భక్తులకు అర్చన చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి శనివారం శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామికి ఘనంగా అభిషేకాలు, ఘనంగా పూజలు జరుగుతాయి. ఆలయంలో వెలసియున్న శ్రీ భక్తాంజస్వామిని ఘనంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

# ముమ్మరంగా ఇంటింట సర్వే



కురబలకోట, నవంబర్ 9 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కురబల కోటలో ముమ్మరంగా ఇంటిం ట సర్వే సచివాలయ సిబ్బంది నిర్వహిస్తోంది. హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌తో ఇంటి యజ మానులతో మ్యాపింగ్ చేస్తు న్నారు. గత ప్రభుత్వ హాయా ంలో సచివాలయ వాలంటీర్లు ఇంటింట సర్వే నిర్వహిం చారు. కూటమి ప్రభుత్వం మళ్ళీ సచివాలయ సిబ్బందిచే ఇంటింటా సర్వే నిర్వహి స్తోంది. ప్రతి కుటుంబం ఈ సర్వేను చేయించుకోవడం వల్ల ప్రభుత్వ పథకాలు పొందవచ్చునని కురబలకోట గ్రామ సెక్రటరీ శేషగిరికుమార్ తెలిపారు. గత నాలుగు రోజుల నుంచి ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కురబలకోట గ్రామంలో 1449 కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకు 56శాతం సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అంగళ్ళు గ్రామంలో 50శాతం సర్వే నిర్వహించినట్లు గ్రామ సెక్రటరీ ఉదయ్‌కుమార్ తెలిపారు.

# చెన్నై కంపెనీతో ఎంఓయు



కురబలకోట, నవంబర్ 9 ప్రభాతవార్త : చెన్నై కంపెనీతో మిట్స్ కళాశాల ఎంఓయు కుదుర్చుకొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. మిట్స్ కళాశాలలోని ఇండస్ట్రీ ఇన్‌స్టూట్ ఇంట్రాక్షన్ సెల్ అధ్వర్యంలో చెన్నైలోని గ్లిజోన్స్ టెక్నాలజీస్‌తో అనుబంధ ఒప్పందం కుదుర్చుకొన్నట్లు ఆయన తెలిపారు. ఆ కంపెనీ ప్రతినిధులు అబ్దుల్ రెహమాన్, బిజినెస్ డెవలప్‌మెంటు ఈడి మణిగంధం, మిట్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథంలు అనుబంధం ఒప్పందాలపై సంతకాలుచేశారు. దీనిద్వారా కంప్యూటర్ సైన్స్ రంగంలో నూతన టెక్నాలజీ హర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్ మిషన్ అండ్ రన్నింగ్ తదితర వాటిపై శిక్షణను ఇస్తారని తెలిపారు.

## మూగజీవులను చంపుకుతున్నట్లు చిరుతపులి

### చిరుతను పట్టుకోమంటున్న గ్రామీణులు

నిమ్మనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త : నిమ్మనపల్లె మండలంలో గత వారం రోజులుగా ముష్టూరు పంచాయితీలోని అడవుల్లో చిరుత సంచరిస్తూ మూగజీవులైన చల్లావారిపల్లెకు చెందిన ఆదెప్ప అనే రైతు ఆవుదూడను చంపడం, పారేసువారిపల్లెలో రామయ్యకు చెందిన మేకను చంపి తినడంతో పాటు గౌనిగారిపల్లెకు చెందిన శంకర అనే గొర్రెల మందపై చిరుత దాడిచేసి రెండు గొర్రెలను గాయపరచడం జరిగింది. మండలంలోని గ్రామస్థులు రాత్రి సమయాల్లో తిరేగుందుకు నిమ్మనపల్లె-మదనపల్లె మార్గంలోనూ పిట్లావాండ్లపల్లె నుంచి బోయకొండ, పుంగనూరు రహదారి ఉండడంతో భోయకొండ భక్తులు వచ్చి వెలుతుండడంతో భక్తాదులు భయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారుల చొరవతో పారెస్టు అధికారులు ద్వారా చిరుతను పట్టుకొని అడవుల్లో వదలాలని పలువురుకోరుతుండగా గ్రామీణులు మాత్రం చిరుత భయానికి వణుకుతున్నారు. మూగజీవులను చంపేసిన తరువాత అటవీఅధికారులు గ్రామాల వైపు వస్తున్నారని ఇప్పటికైనా మూగ జీవాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పలువురు చెబుతున్నారు

## రోడ్డుప్రమాదంలో ఇరువురు రైతులకు తీవ్ర గాయాలు



తంబళ్లపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఇరువురు రైతులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన సంఘటన తంబళ్లపల్లె మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై లోకేష్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె దళితవాడకు చెందిన రైతులు రెడ్డప్ప(58, కాంతారావు(56) సొంత పనపై తంబళ్లపల్లె మండల కేంద్రానికి శనివారం ఉదయం బైకులో వెళ్తుండగా మార్గమధ్యలోని గోపిదిన్నె క్రాస్ వద్ద ఓ ఆటో వేగంగా వచ్చి బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు రైతులు తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడ్డారు. స్థానికులు తంబళ్లపల్లె ఆసుపత్రికి తరలించగారు. పరిస్థితి విషమించడంతో 108 వాహనంలో క్షతగాత్రులను మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై లోకేష్‌రెడ్డి తెలిపారు.

## అనుమానాస్పద మృతి చెందిన మహిళ



తంబళ్లపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం కోసువారపల్లె పంచాయతీ చిన్నపరెడ్డిగారిపల్లెకు చెందిన రామచంద్ర భార్య పార్వతమ్మ(47) శుక్రవారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని ఖననం చేశారు. అయితే మృతురాలు పార్వతమ్మ సోదరుడు బి.కొత్తకోట మండలం అయ్యగారిపల్లికి చెందిన రెడ్డప్ప తన సోదరి మృతి అనుమానాస్పదంగా ఉందని తంబళ్లపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని తిరిగి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఎస్సై లోకేష్‌రెడ్డి విలేకరులకు తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 09, ప్రభాతవార్త: స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న లత అనే మహిళకు రక్తం తక్కువగా ఉండటంతో ఏ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యుడు అహమ్మద్ హుస్సేన్ చేత ఏ పాజిటివ్ రక్తదానం చేయించారు. అహమద్ హుస్సేన్ ఇప్పటికి 11సార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ పాల్గొన్నారు. రక్తదాత అయినటువంటి అహమద్ హుస్సేన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.

# ఆర్డీఓ మురళీ బినామిదారుల ఇళ్ళల్లో ఏసిబి సోదాలు



మదనపల్లెక్రైం, నవంబర్ 9 ప్రభాతవార్త: మదనపల్లె పూర్వపు ఆర్డీఓ ఎంఎస్.మురళి బినామిదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇళ్ళల్లో శనివారం ఏసిబి పోలీసులు సోదాలు నిర్వహించారు. ఏసిబి డిఎస్పి జర్సీ ప్రశాంతి ఆదేశాల మేరకు అనంతపురం ఏసిబి సిఐలు రెండు బృందాలుగా మదనపల్లెకు విచ్చేసి ప్రశాంతనగర్‌లో నివాసం ఉన్న ఆర్డీఓ సోదరుడు వెంకటాచలపతి, రవీంద్రనాథ్‌నగర్‌లో నివాసం ఉన్న విఆర్ఓ శేఖర్ ఇళ్ళల్లో ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించి డాక్యుమెంట్లును సేకరించారు. ఆదాయానికి మించి ఆస్థులు కలిగిఉన్నారని ఆర్డీఓ మురళీపై కేసు నమోదుచేసిన విషయం తెలిసిందే. ఇందేకు సంబందించి ఏసిబి అదికారులు మదనపల్లెలో ఈ రెండు ఇళ్లల్లో సోదాలు నిర్వమించి ఆర్డీఓ మురళికి సంబందించి డాక్యుమెంట్లు సేకరించినట్లు సమాచారం. ఏసిబి సిఐ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించామని ఈ తనిఖీల్లో తాము సేకరించిన డాక్యుమెంట్లు ఇతర వివరాలు ఉన్నతాధికారులకు నివేధిక ఇస్తామన్నారు.

## అన్నమయ్య జిల్లాలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలి




రాయచోటి, నవంబరు 9, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలో సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పిలుపునిచ్చారు. శనివారం రాయచోటి పట్టణంలోని మాసాపేటలో గల సాయిశుభ కల్యాణ మండపంలో బీజేపీ రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ కె.నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ బాజేపీ జిల్లా వ్యాప్తంగా రోజు రోజుకు బలోపేతం అవుతోందన్నారు. రాబోవు రోజుల్లో అన్నమయ్య జిల్లాలో బీజేపీ మరింత బలోపేతం కావాలంటే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఐక్యంగా కృషి చేయాలన్నారు. అనంతరం బబీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ప్రసంగించారు. గతంలో సోషల్ మీడియా ప్రతినిధులు బబీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరితో పాటు ఇతర బీజేపీ నేతలపై ఎన్నో రకాల అసభ్యకర పోస్టులు పెట్టడం వైసీపీ నేతలు మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. మోదీ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త అభిమానులు నిరంతరం పార్టీ కోసం కష్టపడుతూ భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి బ్రహ్మం, జిల్లా ఇన్‌ఛార్జి చంద్రమౌళి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు, ఎన్నికల సహాయ అధికారి పులి నరేందర్‌రెడ్డి, ఎన్నికల సహ రిటర్నింగ్ అధికారి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్, గజపతిరాజు, రాయచోటి ఇన్‌ఛార్జి కోకన్వీనర్ నిర్మల కుమార్, జిల్లా అధికార ప్రతినిధి డా.పాలగిరి శ్రీనివాసకుమార్ రాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పంచాయతీరాజ్ రాష్ట్ర పరిపాలనాధికారుల సంఘ రాష్ట్రష కార్యవర్గ సమావేశం



పెండ్లిమర్రి, నవంబరు 9, ప్రభాతవార్త: విజయవాడ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏపీ పంచాయతీరాజ్ రాష్ట్ర పరిపాలనాధికారుల సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగంది. ఎస్.కె.బాబురావును గౌరవాధ్యక్షులుగాను, రాష్ట్ర అధ్యక్ష పదవికి సయ్యద్ అల్తాఫ్ హుసేన్‌ను, రాష్ట్ర కార్యదర్శిగా పార్ధసారధిని, రాష్ట్ర ట్రెజరర్‌గా రవికుమార్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి విజయవాడ మండల పరిషత్ పరిపాలనాధికారి కృష్ణప్రసాద్ సభాధ్యక్షత వహించారు.

## తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం జయప్రదం చేద్దాం



సిద్దవటం, నవంబరు 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని మాధవరం-1 గ్రామంలో రాష్ట్ర అధినాయకత్వం పిలుపు మేరకు అన్నమయ్య జిల్లా తెదేపా పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆదేశా లతో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భ ంగా మండల తెదేపా అధ్యక్షులు శనవారపు మోహన్‌రెడ్డి మాట్లాడు తూ మండల పరిధిలో పండగ వాతావరణంలో స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతున్నాయని సభ్యత్వ నమోదు కార్యక్రమం వల్ల ప్రమాద బీమా పథకం వర్తిస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు కార్యకర్తల సంక్షేమ నిధికి ఎళ్లవేళలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి దశరథనాయుడు, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు డా.వీరభద్రుడు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్ నాయుడు, బొడిచర్ల వెంకటరత్నం, హరిప్రసాద్, గురవయ్య, చెన్నకేశవులు, మహేంద్ర, మామిళ్ల మురళీ, కమల్‌బీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులు

### - పట్టించుకోని సంబంధిత అధికారులు



సిద్దవటం, నవంబరు 9, ప్రభాతవార్త: ఆటోవాలాలు పరిమితికి మంచి ప్రయాణికులను తరలిస్తున్నారు. నిబంధన అధికారులు పట్టించుకోకపోవడంతో మండల పరిధిలోని లింగంపల్లి, మాచుపల్లి, కడపాయపల్లె, దేగనపల్లి తదితర గ్రామాల నుంచి ప్రజలు నిత్యం కడపకు వెళ్తుంటారు. ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను తరలించడంపై గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రయాణికులు ముగ్గురితో పాటు డ్రైవర్ ఉండాలి. కానీ ఒక్క ఆటోలో దాదాపు 10 నుంచి 12 మందిని ఎక్కించుకొని ఆటో వెనక వైపున నలబడి ఉండడం పొరపాటున జరగరానిది జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడతాయి. ఇప్పటికైనా సంబంధిత రవాణా అధికారులు తనిఖీలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## బీసీల సంక్షేమం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం



సిద్దవటం, నవంబరు 9, ప్రభాతవార్త: బీసీల సంక్షేమ అభివృద్ధి రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని నామినేటెడ్ పదవుల్లో సముచిత న్యాయం జరిగిందని యాదవ కమ్యూనిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలో శనివారం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో ఒకే సామాజిక వర్గానికి పదవులు కట్టబెట్టారని రాష్ట్ర సీఎం నాయకత్వంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతోందని ఏపీ రాష్ట్ర యాదవ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ నరసింహ యాదవ్‌కు కల్పించడం హర్షించదగ్గ విషయమని సీఎంను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.వంద కోట్లతో రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శ్రీకారం



ఓబులవారిపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త: రైల్వేకోడూరు నియోజకవర్గానికి ఐదు మండలాలు కలిసి రూ.వంద కోట్లతో వివిధ శాఖల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఓబులవారిపల్లె, పుల్లంపేట, కోడూరు, చిట్వేలి, పెనగలూరు మండలాల్లో దాదాపు రూ.18 కోట్లతో సీసీ రోడ్లు పంచాయతీరాజ్ పనులు ప్రారంభించడం జరిగింది. అయితే పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రాజెక్టులకు రూ.25కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఏది ఏమైనా రైల్వేకోడూరు నియోజకవర్గం అభివృద్ధి దినదినాభివృద్ధిగా నూతన శోభను సంతరించుకుని గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధికి పునాదులు వేసే దిశగా పని చేస్తోంది. ఏ గ్రామంలో చూసినా పల్లెల్లో సీసీ రోడ్లు నిర్మించడంతో కొత్త శోభ సంతరించుకుంటోంది. అన్ని విధాలా అభివృద్ధి పనులు చేపడుతున్నారు. కొన్ని చోట్ల సీసీ రోడ్లు నాసిరకంగా నిర్మాణం పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినపడుతున్నాయి. పనులు చేసేటప్పుడు నాణ్యతగా చేయాలని అధికారుల పర్యవేక్షణ ఉండాలని పలువురు గ్రామస్థులు, ప్రజా నాయకులు, సంఘాల నాయకులు కోరుతున్నారు.

## సమాచార హక్కు చట్టం ఉమ్మడి చిత్తూరు జిల్లా జనరల్ సెక్రటరీగా వినాయక



కలికిరి, నవంబరు 9, ప్రభాతవార్త: ఉమ్మడి చిత్తూరు జిల్లా సమాచార హక్కు చట్టం జనరల్ సెక్రటరీగా డేరంగుల వినాయకను నియమిస్తూ సమాచార హక్కు చట్టం నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బండి రెడ్డిప్రసాద్, రాష్ట్ర చీఫ్ కమిషనర్ రమేష్‌రెడ్డిలు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. డేరంగుల వినాయక మాట్లాడుతూ జిల్లా జిల్లా మరియు గ్రామీణ ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి సమాచార హక్కు చట్టం ప్రజలకు అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా చూస్తానన్నారు.

## మాలలంతా ఏకమై ఎస్సీ వర్గీకరణను అడ్డుకుందాం..



కలికిరి, నవంబరు 9, ప్రభాతవార్త: అసంబద్ధ ఎస్సీ వర్గీకరణను చేపట్టకూడదని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఎ అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు గుమ్మడి నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ మాలలంతా ఏకమై ఎస్సీ వర్గీకరణనుఅడ్డుకుందామని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదమ్ముల్లా ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చు రేపడం భావ్యం కాదని హితవు పలికారు. అసంబద్ధమైన వర్గీకరణను నిలుపుదల చేయాలని ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఎస్సీ వర్గీకరణపై ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతున్నామని తక్షణం వర్గీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు కె.వి.రమణ, మండల నాయకులు వెంకట ముని, చెక్కల రెడ్డప్ప, సూర్యనారాయణ, నిమ్మనపల్లి నాగన్న, మధు, సుధాకర్, వేణు, భాను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవల దినోత్సవం..

కడప లీగల్, నవంబరు 9, ప్రభాతవార్త: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా కడప కోర్టు ఆవరణం నుంచి ఆర్టీసీ బస్టాండులో గల అంబేద్కర్ సర్కిల్ వరకు తిరిగి అంబేద్కర్ సర్కిల్ నుంచి కోర్టు ఆవరణం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో మానవ హారం నిర్వహించారు. పోలీసు వారి సహకారంతో జిల్లాలోని గ్రామాలను దత్తత తీసుకొని వాటిని వాజ్యములు లేని గ్రామాలను మరియు రెవెన్యూ శాఖ, లేబర్ డిపార్ట్‌మెంట్, ఉమెన్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సహకారంతో ఫిర్యాదులు లేని గ్రామాలను గుర్తించి న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, బసిరెడ్డి బసవతారక లా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పోలీసు అధికారులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎస్‌హెచ్‌జీ ఇన్‌కం ప్రొఫైలింగ్ సర్వే : ఏపీఎం గంగాధర్

తంబళ్లపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్.హెచ్.జి.ఇన్‌కం ప్రొఫైలింగ్ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఐకేపీ ఏపీఎం గంగాధర్ పిలుపునిచ్చారు. శనివారం ఐకేపీ కార్యాలయంలో సంఘ మిత్రలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ ఇన్‌కం ప్రొఫైలింగ్ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఐకేపీ ఏపీఎం గంగాధర్ పిలుపునిచ్చారు. ఈఎస్‌హెచ్‌జీ ఇన్‌కం ప్రొఫైలింగ్ యాప్ సర్వే ద్వారా మహిళా సంఘాల సభ్యుల సమాచార సేకరణతో సభ్యుల భవిష్యత్తు ప్రణాళిక ఏర్పాటుకు చేయడం జరుగుతుందని సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో సంఘ మిత్రల సంఘ నాయకురాలు సిద్దమ్మ, ఐకేపీ మండల అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, సీసీలు నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, మండలంలోని సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనకు జన తరంగమై తరలి రండి

### - ఎంఎస్‌పీ జాతీయ నాయకులు నరేంద్రబాబు



తంబళ్లపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త: ఈనెల 14వ తేదీ మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి మాదిగ సోదరుడు జన తరంగమై తరలిరావాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకులు నరేంద్రబాబు పిలుపునిచ్చారు. శనివారం తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 1న రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేపట్టవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ విషయమై జరిగే మాదిగల సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పాల్గొంటటారని తెలిపారు. భవిష్యత్తులో ఎస్సీ వర్గీకరణ జరిగి ప్రతి మాదిగ రిజర్వేషన్ ఫలాలతో అభివృద్ధి బాట పట్టడం ఖాయమన్నారు. ముఖ్యంగా మాదిగ యువత తమ భవిష్యత్తు కోసం తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపి మాదిగ, తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి వేటా మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు వెంకటప్ప, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారే తప్ప ప్రజా పాలన చేయడం లేదు

### - ఇచ్చిన హామీలను, పాలనను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం



రాయచోటి, నవంబరు 9, ప్రభాతవార్త: రాయచోటిలో జరిగిన మీడియా సమావేశంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అమరనాథ్‌రెడ్డి, మదనపల్లె ఇన్‌ఛార్జి నిస్సార్ అహ్మద్‌లు అసభ్యకర పోస్టులు పెడుతున్న టీడీపీ సోషల్ మీడియాపై వైసీపీ శ్రేణులతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులపైన ఎంత దారుణమైన పోస్టింగ్‌లు పెట్టారో అందరూ చూస్తున్నారని కేవలం టీడీపీ వారిపైనే పోస్టులు పెట్టారని వారిని వవెంటాడి కేసులు పెట్టడం సరికాదన్నారు. మహిళలపై ఎవరూ అసభ్యకరమైన పోస్టింగులు పెట్టిని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో బ్రిటీస్ ప్రభుత్వానికి ప్రస్తుత కూటమికి తేడా లేదని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను ఇచ్చి వాటిని అమలు చేయలేదని తాము వారి కర్తవ్యాన్ని గుర్తు చేస్తుంటే కేసులు పెట్టడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, వైస్‌ఛైర్మన్ ఫయాజుర్ రహిమాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొలిమి హరూన్‌బాషా, బీసీ సెల్ విజయభాస్కర్, జానం రవీంద్ర యాదవ్, అన్నా సలీం, అబుజర్ తదితరులు పాల్గొన్నారు.

